RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
సోమవారం , 27 - 4 -2026

# ఊరూర వాడ గులాబీ జెండా పండుగను నిర్వహించాలి

## నేడు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27వ తేదీన గులాబీ శ్రేణులు ఘనంగా జెండా పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పార్టీ పెద్దలు నిర్ణయించడం జరిగిందని ఈ కార్యక్రమాన్నికొత్తగూడెం నియోజక వర్గంలో అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ అధ్యక్షులు, డివిజన్ ఇంచార్జీలు, పంచాయితీల సర్పంచ్ లు, కార్మిక, విద్యార్థి సంఘాల నాయకులు, మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీపీ, మాజీ ఎంపిటీసీలు మాజీ సర్పంచ్ లు ఇంచార్జ్ లు కార్యకర్తలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జెండా పండుగను నిర్వహించి ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనా మమహోత్సవం

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కొత్వాల



పాల్వంచ (తెలంగాణ వాణి)

పాల్వంచ మండలం పరిధి లక్ష్మీదేవిపల్లి పంచాయతీ విరాట్ నగర్ లోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి 333 సంవత్సరము ఆరాధనా మమహోత్సవములను ఘనంగా నిర్వహించారు. ఆదివారం దేవాలయంలో అలయ పూజారి బ్రహ్మశ్రీ పెద్దోజా నాగాచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, తోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొని, పూజలు చేశారు. ఈ ప్రత్యేక పూజల్లో వీరబ్రహ్మేంద్రస్వామి పతాకావిష్కరణ, గణపతి పూజ, అభిషేకాలు, పల్లకీసేవ, మూలమంత్ర హోమకార్యక్రమము, సజీవ సమాధి ఘట్టం వంటి పూజలను పూజారి బ్రహ్మశ్రీ ఆరిందాల యస్వంత్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. వెయ్యిమంది భక్తులకు మహాప్రసాదం వితరణ ఈ సందర్భంగా సుమారు వెయ్యిమంది భక్తులకు మహా అన్నప్రసాద వితరణ జరిపారు. అన్నదానం కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలె జానకిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నాంపల్లి వేణుగోపాలాచారి, సెక్రటరీ మోత్కురి రవీంద్రాచారి, కోశాధికారి జుజ్జురి ప్రభాకరాచారి, కాపర్తి వెంకటాచారి, బసవపాత్రుని తిరుపతి, కట్టుకోర్టుల సత్యనారాయణ, అక్కేనపల్లి వెంకటేశ్వర్లు, వద్దిపట్టి రాఘవాచారి, సీతారామాచారి, ధీగుట్ల వెంకటాచారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దార నగేష్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

## చలివేంద్రాన్ని ప్రారంభించిన కుదుమూరి, కంభంపాటి






కొత్తగూడెం (తెలంగాణ వాణి)

పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దారా నగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొదుమూరి శ్రీనివాస్, 51వ డివిజన్ కార్పొరేటర్ కంభంపాటి దుర్గ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ఎంజి రోడ్లో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ప్రధాన రహదారిగా ఉన్న ఎంజీ రోడ్లు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల పాదుచారులకు మంచినీటి సౌకర్యం కల్పించిన వారు అయ్యారన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్య వైశ్య ప్రముఖులు కంభంపాటి రమేష్ , దారా రమేష్ , కొదుమూరి సురేష్, చక్కా లక్ష్మణ్ రావు, మిట్టపల్లి పాండయ్య ,గునిపాటి సుధాకర్, నరేంద్రుల ఋషి, కూర శ్రీధర్ , డైమండ్ రావు, వారణాశి సురేష్, కొయ్యడ నగేష్,జూలూరి ఆనంద్ ,తమిశెట్టి మహేష్, గరినిణి వెంకటేశ్వర్లు, వేమిశెట్టి శ్రీనివాస్, ముక్క కిషోర్ ,శ్రీకాంత్ ,తెల్లకుల నవీన్ , ఏళ్ల జగనాథం , రాము తదితరులు పాల్గొన్నారు. వేముల అప్పారావు అమ్మవారి జన్మదిన సందర్భం గా చలివేంద్రం నిర్వహణకు రు. 1000/- అందజేశారు.

# కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం

## మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



తిమ్మాపూర్ (తెలంగాణ వాణి)

రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేశామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. ఆదివారం తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించా రు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వరి దిగుబడు లు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో వాటి కొనుగోళ్లను ముమ్మరం చేశామని,ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన చెప్పారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా వెనువెంటనే కొనుగోలు చేసి పంపించాలని ఆయన సూచించారు. రైతులు కూడా ఆమె పండించి న ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకొని ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందా లని ఆయన రైతులను కోరారు. బీరప్ప గుడి పునర్నిర్మా ణానికి ఎమ్మెల్యే భూమి పూజతిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో బీరప్ప మహంకాళి గుడి పునర్నిర్మా ణ పనులకు ఆదివారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కపంపల్లి



సత్యనారా యణ భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, పర్లపల్లి సర్పంచ్ స్వప్న రాజేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసర్ల సంపత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్,మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,పార్టీ నాయకులు బుధారపు శ్రీనివాస్, గోగూరి నరసింహారెడ్డి,కంది అశోక్ రెడ్డి, గొట్టిముక్కల సంపత్ రెడ్డి,పెద్ది సంపత్, మహేందర్,బుర్ర అజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# జైశ్రీరామ్ అనే నాదంతో మార్మోగిన ప్రకాశం స్టేడియం

## కాషాయమైన హిందూ సమ్మేళన సభ ప్రాంగణం

## చిన్నారుల కళా ప్రదర్శనలు,

## జన సమూహాంతో సందడి

## ప్రతి ఒక్కరికి బొట్టు పెట్టి కంకణాల ధారణతో స్వాగతం







కొత్తగూడెం (తెలంగాణ వాణి)

హిందూ సమాజంలో చైతన్యం, ఐక్యత సాధించే క్రమంలో జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం జై శ్రీరామ్ అంటూ నినాదాలతో మార్మోగిపోయింది. గత పది రోజులుగా హిందూ సమ్మేళన సభ విజయవంతం కోసం జిల్లా వ్యాప్తంగా నిర్వాహకులు విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏ పల్లెలో చూసిన, తండాలో చూసిన, ఏ కార్మిక వాడల్లో చూసిన హిందూ సమ్మేళన కార్యక్రమం గురించి చర్చలు జరిగాయి. ఆదివారం ప్రకాశం స్టేడియం గ్రౌండ్లో భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. హిందువులు ప్రతి గ్రామం నుంచి, ప్రతి ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్టేడియం ను నిర్వాహకులు కాషాయ రంగు జెండాలు, బ్యానర్లతో చేయడంతో స్టేడియం కాషాయ రంగుగా మారిపోయింది. ప్రాంతాలనుంచి వచ్చిన హిందువులు జైశ్రీరామ్ అంటూ ఒకరినొకరు పలకరించుకోవడం కనిపించింది. భారీ బందోబస్తు నడుమ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హిందూ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి వచ్చిన ప్రతి మహిళ, పురుష అనే తేడా లేకుండా ముందుగా నిర్దేశించిన మహిళలు నుదుటున తిలకం దిద్ది, చేతికి కంకణం కట్టి ప్రతి ఒక్కరికీ స్వాగతం పలికారు. హిందూ సమ్మేళన కార్యక్రమం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమంలో నిమగ్నమైపోయారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కీర్తి రాజారాం ప్రభుజి పాల్గొనగా, విశిష్ట అతిథిగా అరుణాచల స్వామీజీ, ప్రధాన వక్తగా లింగం శ్రీధర్, మహిళ వక్తగా పెద్దాడు ఆశాలత హిందూ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను వాటిని ఎలా ఎదుర్కోవాలోనన్న సందేశాలు ఇచ్చారు. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా ప్రముఖ నృత్య కళాకారుని సీతా ప్రసాద్ శిక్ష బృందం చే నృత్య ప్రదర్శనలు జరిగాయి. అలాగే శ్రీరామదాసు గాత్ర గాన ప్రదర్శన నిర్వహించారు. ఈ సమ్మేళన కార్యక్రమానికి ఎలాంటి అవాంతరాలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆధ్వర్యంలో డి.ఎస్.పి ఆదినారాయణ పర్యవేక్షణలో మూడు పోలీస్ స్టేషన్ల ఇన్చార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్లు నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రకాశం స్టేడియం కి ఇరువైపులా భారీ ఎత్తున లౌడ్ స్పీకర్ ఏర్పాటు చేశారు.

# ఘనంగా కలెక్టరేట్లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతోత్సవాలు



## జాయింట్ కలెక్టర్ ను సత్కరించిన ఆర్యవైశ్య సంఘం నేతలు

## ప్రభుత్వ లాంఛనాలతో శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు జరపటం హర్షం



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

వైశాఖ శుద్ధ దశమినాడు కలెక్టర్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. ఆదివారం ఆర్యవైశ్య కుల దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి యొక్క జయంతి ని మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రవ్యాప్తంగా పండుగ జరుపుకోవాలని ఆదేశించిన మేరకు జిల్లా కొత్తగూడెం ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో జరిగాయి. అధికారుల సూచనల మేరకు ఆర్యవైశ్య సంఘాల నేతలతొ కలెక్టర్ ఆఫీస్ నందు అమ్మవారి పూజ, కన్యకా పరమేశ్వరి అమ్మ వారు ఈ భూమిపై ఎలా అవతరించినది వక్తలు తమ ఉపన్యాసం ద్వారా తెలియపరిచారు. ఈ కార్యక్రమం చాలా ఘనంగా జరుపుకోవడం జరిగింది. కన్యకా అమ్మవారి ఫోటోలు జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అంతేగాక ఈ కార్యక్రమానికి వచ్చిన ఆర్యవైశ్యలందరికి చేసి చేతులు మీదుగా అమ్మవారి చిత్రపటాలను అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ను చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొదుమూరు శ్రీనివాసరావు, ఆర్యవైశ్య అన్నదాన సత్రం అధ్యక్ష కార్యదర్శులు కంభంపాటి రమేష్, మిట్టపల్లి పాండురంగారావు, పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా నగేష్, జిల్లా మహాసభ అధ్యక్షులు దారా రమేష్, 51 డివిజన్ కార్పొరేటర్ ఖమ్మం పార్టీ దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో పూల బొకేను అందించి పట్టు శాలవతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మోటమర్రి రామకృష్ణ, చొక్కా లక్ష్మణరావు, గుడాల అచ్యుతరావు, కొయ్యడ నగేష్, కూర శ్రీధర్, వారణాసి సురేష్ లతో పాటు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారం ఉంటే అరాచకం! చట్టాలంటే పరాచకం!

## ధర్జాగా కబ్జా పెట్టి!దౌర్జన్యంగా పార్టీ ఆఫీస్ గట్టిన, బీఆరెస్ పార్టీ నేతలు!

## నీతులు చెప్పడంలో వాళ్ళు దేశ ముదురు తాతలు!

జనగామ:ఎప్రిల్26 (తెలంగాణ వాణి ప్రతినిధి)

రాష్ట్ర భూపరిపాలన శాఖ సీసీఎల్ఏ అధికారికంగా కేటాయించకుండానే, ఎటువంటి అధికారిక ధ్రువ పత్రం ఇవ్వకుండానే ,ప్రభుత్వానికి రుసుము చెల్లించకుండానే,అడ్డగోలుగా,అడిషనల్ అలాట్మెంట్ ప్రపోజల్స్ను అడ్డుపెట్టుకొని,ఆక్రమించుకున్న 0-28 గుంటల భూమిని కబ్జా పెట్టి బీఆరెస్ పార్టీ జనగామలో జిల్లాపార్టీ ఆఫీస్ కట్టినట్లు తెలుస్తున్నది. భూమిని కబ్జా నిరోధక చట్టాన్ని ప్రయోగించి,భూమిని రికవరీ చేయాలని,ప్రజావాణిలో పిటిషన్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతున్నది.జనగామ జిల్లా,జనగామ మండలంలోని యశ్వంతాపూర్ గ్రామ శివారు సర్వేనెంబర్ 82/15/1 లో 0-01 గుంటలు,82/16/1 లో 0-17 గుంటలు 82/17/1 లో 0-22 గుంటలు కలిపి మొత్తం 1-00 ఎకరం అంటే 4840 చదరపు గజాలకు,100 రులకు గజం ఒక్కంటి చొప్పున,ఒక్క ఎకరం మించి అస్సలే ఇవ్వొద్దని,జీవో ఎమ్మెస్ నెంబర్ 66, ప్రకారం 21-06-2019 నాటి ఆర్డర్ ఉన్నట్లు తెలుస్తున్నది,అయినా సదరు సర్వే నెంబర్ భూమి పేరు మీద ఫెయిల్ అయ్యిన బ్యాంక్ ఆఫ్ బరోడా చెక్కును,ఆంధ్ర బ్యాంక్ లో వేసిన డిపాసిట్ వోచర్ మీద చెల్లని చెక్కు అని స్పష్టంగా వ్రాసినట్లు ప్రజల్లో చర్చ జరుగుతున్నది,అయిన బారాస పార్టీ ఆఫీస్ నిర్మాణం కోసం చట్ట విరుద్ధంగా ఎకరము స్థలంను కేటాయించారు. అదే గాక 0-28 గుంటల అసైన్డ్ భూమిని కబ్జా చేసి,కేటాయించిన భూమి నుండి అర ఎకరం భూమిని,పార్కింగ్ కోసం వదిలి,ఇంకో అర ఎకరం+0-28(కబ్జా స్థలం)=1-08 గుంటల్లో బారాస పార్టీ ఆఫీస్ ఎటువంటి అనుమతులు లేకుండా,అక్రమ నిర్మాణం చేస్తుంటే,జిల్లా అధికారులు అక్రమ కట్టడాలను ఆపలేక పోయారు.ఆర్సీ నెంబర్ బీ/ 1779/2025 26-09-2025 ఫైల్ ద్వారా అప్పటి తహసీల్దార్, అప్పటి కలెక్టర్ కు,బారాస పార్టీ ఆఫీస్ కు ఇచ్చిన లొకేషన్ స్కెచ్ ఫైల్ నెంబర్ బీ/2780/2019 ధ్వారా అక్కడ 1-22 ఎకరాల స్థలం ఉంది అని అప్పటి సర్వేయర్,రిపోర్ట్ సబ్మిట్ చేసినట్లు కలెక్టర్ కు నివేదిక అందించినప్పటికీఅందుకు తగిన ఆధారాలు ఉన్నప్పటికీ,పాత కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఎటువంటి చర్యలు తీసుకోలేదని,ఆగిపోయిన విచారణను, అందుకు తగిన చర్యలను వేగవంతం చేయాలని,ప్రస్తుత కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు తిరిగి 30-03-2026 నాడు కొందరు,ప్రజావాణిలో పిటిషన్ ఇచ్చినట్లు,దాని విషయంలో జిల్లా కలెక్టర్ వెంటనే ఆర్డీఓ గోపిరామ్ నాయక్ ను విచారణ జరిపి,రిపోర్ట్ సబ్మిట్ చేయాలని ఆదేశాలు జారీచేసినట్లు, వెంటనే ఆర్డీఓ 04-04-2026 నాడే విచారణ జరిపి,0-20 గుకబ్జాకు గురి అయ్యింది వాస్తవమేనని కలెక్టర్కు రిపోర్ట్ సబ్మిట్ చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మొత్తానికి కబ్జా విషయం కలెక్టర్ కు ముట్టినప్పటికీ చర్యలు లేవని ప్రచారం జరుగుతున్నది.వనిత టీ స్టాల్ కింద 6 గజాల అక్రమస్థలం ఉంటేనే,హైకోర్ట్ పరిధిలో కేసు ఉండగానే,డబ్బాలు చెత్త బుట్టలో వేయించిన జిల్లా యంత్రాంగం బారాస పార్టీ ఆఫీస్ కబ్జా కోరల నుండి అర ఎకరం ప్రభుత్వ భూమిని బయటకు తీయడానికి బయపడుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది. బారాస కబ్జా విషయంలో జనగామ ఎమ్మెల్యే పల్లాకు జనగామ ఆర్డీఓ మెల్లగా నోటీసు ఇచ్చినట్లు,ఆయన మొన్న జరిగిన జగిత్యాల సభను అడ్డు పెట్టుకొని సల్లగా సావు కబురు చెప్పి, ఆర్డీఓను టైం కోరినట్లు ఆయన అంగీకరించినట్లు తెలుస్తోంది.